## కుట్రలు, దౌర్జన్యాలు వైసీపీ పోషిస్తున్న కవలలు

- తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని
- అక్రమణలే వైసిపికి నిత్య భోజనాలు
- సహజ వనరుల దోపిడీ లేకుంటే కునుకురాదు
- తాయిలాలకు లొంగిపోతున్న అధికారులు
- దొంగ ఓట్లు చేర్పులకు రోజుకొక ఎత్తుగడ
- తుడా పనులు చేజిక్కించుకుంటున్న కంపెనీలు ఎవరివో చెప్పగలరా
- పరీక్షల నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రకటించే ధైర్యం ఉందా

4


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

బుధవారం 18 అక్టోబర్ 2023 పేజీలు : 6









## మార్పు మొదలైంది...

# అధికారం తథ్యం

### బాబు చేసింది అభివృద్ధి.. జగన్ చేసేది వినాశనం

### తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు

2



వైకాపా అరాచక పాలనకు ఓటుతో గుణపాఠం చెప్పాలని వచ్చేఎన్నికలలో టిడిపి విజయం ఖాయమని. వచ్చేఎన్నికల్లో టిడిపి విజయాన్ని వైసిపిఅడ్డుకోలేదు అని తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు ప్రభుత్వంపై మండిపడ్డారు. రాష్ట్రంలోని రాక్షస పాలన సాగుతుంది . అవినీతి తప్ప సంక్షేమం లేదని అక్రమంగా చంద్రబాబు నాయుడు నుఅరెస్ట్ చేసి సీఎం పైశాచాక ఆనందం పొందుతున్నాడని. స్కిల్ డెవలప్మెంట్ లో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదు ఇంకెన్నాళ్లీ అరాచకం. అరాచకానికి చమర గీతం పాడేద్దాం అని పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించిందన్నారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని.మా నాయకుడు త్వరలోనే కడిగిన ముత్యంలో బయటకు వస్తారని తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. మంచి రోజులు రావాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నిగెలిపించాలన్నారు.

ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)

## ఓజిలిలో మట్టి మాఫియా ఆగడాలు !

### యథేచ్ఛగా వాగులు, చెరువుల్లో తవ్వకాలు





- చెరువులను, ప్రభుత్వ భూములను పిండి చేస్తున్న వైనం
- అక్రమార్కులకు స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయ్ అంటున్న మండల ప్రజలు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ, గనులశాఖ అధికారులు
- కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి
- లక్షల కురిపిస్తున్న చెరువు పక్కన గ్రావెల్
- అక్రమ తరలింపుకు అడ్డుగా నిలిచిన సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు
- గ్రామస్తులు అధికారులు అడ్డగించిన వైనం.. నిలిచిన టిప్పర్
- అడ్డదారిలో మిగతా వాహనాలు పరార్
- చెరువు పక్కన పొలం వద్ద నిలిచిన హిటాచి
- అడ్డగోలుగా చెరువు పక్కన భారీ స్థాయిలో గుంట
- ఓ బడా బాబు చెరువును ఆక్రమించారంటూ గ్రామస్తులు ఆరోపణ
- ఓజిలి మండలం రుద్రపాలెంలో సంఘటన

3

ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

ప్రజాప్రశ్న బుధవారం 18 అక్టోబరు 2023

# వెంకటగిరిలో ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధి విస్తృత పర్యటన







**▶▶ ఓడీఓపీ అవార్డు 2023 పోటీలో వెంకటగిరి చేనేత**

**▶▶ తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి**

**వెంకటగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** "ఒన్ ఇండియా ఒన్ ప్రోడక్ట్ (ఓడీఓపీ) అవార్డు 2023 " ప్రతిష్టాత్మకంగా జరిగే పోటీలో వేంకటగిరి చేనేత ఉత్పత్తులకు కేంద్ర ప్రభుత్వ సహాయంతో జాతీయ, అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి తోడ్పాడు అవుతుందని అందుకే నేడు పరిశీలిస్తున్నామని ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధి బృందం ప్రతినిధి జగీష్ తివారి మిశ్రా తెలిపారు. మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వెంకటగిరి చేనేత పోటీపడుతున్న నేపథ్యంలో వెంకటగిరిలో ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధితో జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, అధికారులు విస్తృతంగా పర్యటించి వెంకటగిరి చేనేతపై నేత నుండి విక్రయం, చరిత్ర, సంస్కృతి వంటివి నేతన్నలతో , నిష్ణాతులతో మమేకమై స్వయంగా పరిశీలించారు. ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలోని 751 జిల్లాల నుంచి 1,102 రకాల స్థానిక ప్రత్యేక నైపుణ్యాన్ని ప్రతిబింబించే హస్తకళా ఉత్పత్తుల తరపున ఆయా జిల్లాల, రాష్ట్రాల అధికారుల నుంచి అందిన ప్రతిపాదనల మేరకు నేడు తిరుపతి జిల్లాకు చెందిన వేంకటగిరి చేనేత వస్త్ర నైపుణ్య ఉత్పాదనలు పరిశీలించడం జరిగిందని , కేంద్రానికి నివేదిక అందించానున్నామని వివరించారు. అలాగే ప్రతి విషయంలో అడుగు అడుగునా అభిమానించిన నేతన్నలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన వేంకటగిరి చేనేత వస్త్రాల నైపుణ్యానికి ఓడీఓపీ 2023 అవార్డు లభించి సంబంధిత మార్కెటింగ్ మరింతగా విస్తరించడమే కాక జిల్లా ప్రతిష్ఠ కూడా మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి జిల్లా పరిధిలో ఉన్న వేంకటగిరి చేనేత వస్త్రాలను 1700 సంవత్సరంలోనే నెల్లూరుకు చెందిన వెలుగుగోటి రాజవంశం పోషిస్తూ ఉన్నట్టు చారిత్రక ఆధారాలు ఉన్నాయని, అంచెలంచెలుగా నేసేవారిలో పెరుగుతూ వచ్చిన సృజనాత్మక క్రమంలో వెండి జరీ, ఆఫ్ ఫైన్ జరీ వంటి రకాలతో ప్రసిద్ధి చెందిన వేంకటగిరి చీరలు 150 సంవత్సరాలకు పైగా దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలనే కాక విదేశీ పర్యాటకులను కూడా ఆకట్టుకుంటూ వస్తోందని ఒడి ఓపి అవార్డు ఈ పోటీలో తప్పక సాధిస్తుందని ఎందుకంటే నేటి పరిశీలనలో ప్రాముఖ్యత, మన సంస్కృతి ప్రతిబించేలా వుందని అన్నారు. మంగళవారం 8 గంటలకు చేరుకున్న ఇన్వెస్ట్ ఇండియా టీం కమిటీ ప్రతినిధి కి తెలుగు గంగ గెస్ట్ హౌస్ లో వెంకటిగిరి చేనేతకు వున్న ప్రాముఖ్యత, దాదాపు 12 మంది కేంద్ర అవార్డులు పొందిన వారిలో ఇక్కడ వున్నారని , ప్రసిద్ది , ప్రాముఖ్యతలు వివరించారు. అలాగే నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి కమిటీ ప్రతినిధికి స్వాగతం పలికారు. అనంతరం వెంకటగిరిలో బంగారు పేటలో నేతన్న నాగరాజు నూలు వాడికే ఆశును చూపిస్తూ ఆశు ప్రక్రియ అనతరం గంజికి పంపే విధానం వివరించారు. నేతన్న మల్లిఖార్జున పట్టు , కాటన్ వంటివి వస్త్రాలు దోనికి చుట్టే విదానం వివరించారు. టాటా ట్రస్ట్ అంతరాన్ అందిస్తున్న సహకారం , నేతన్నలను వారి వృత్తిలో నైపుణ్యత కల్పించడం,మగ్గం పై నేత నేయడం, వస్త్రం పై దేవుళ్ళ బొమ్మల అల్లకం వంటివి ఉచిత శిక్షణ ఇస్తున్న వంటివి వివరించగా, స్థానిక నేతన్నలు వృత్తిలో కలిగే సంతోషాన్ని , తమ అనుభవాలను వివరించారు. భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ, చేనేత అభివృద్ధి కమిషనర్ కార్యాలయం సహకారం తో కేంద్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత మల్లిఖార్జున వేయి మందికి పైగా శిక్షణ ఇచ్చిన మగ్గాలు, నేసిన రకాల చీరలు, తనకు అందిన అవార్డులు , కేంద్ర ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో అందించిన ఎలక్ట్రానిక్ నేత మిషన్ (పవర్ లూం కాదు )వంటివి వివరించారు. అలాగే మరో అవార్డు గ్రహీత అయిన జి.రమణయ్య జమాది ట్రెడిషన్ రంగంలోచీరలపై నేసిన బొమ్మల వస్త్రాలను , నేసే విధానం, రాజుల కాలంలో వీటి ప్రత్యేకత వివరించారు. రాజ రాజేశ్వరి చేనేత సహకార సంఘం పరిశీలించి సంఘంద్వార ముడి సరుకులు ఇవ్వడం, నేతన్నలకు ఉపాధి కల్పించడం, నేసిన వాటికి ప్రముఖ కంపెనీలతో మాట్లాడి మార్కెటింగ్ కల్పించడం వంటివి సంఘం ప్రతినిధి సుమంత్ వివరించారు. అనంతరం ప్రగాడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ హాండ్ లూమ్ టెక్నాలజీ కళాశాల పరిశీలించి అక్కడ అందుతున్న శిక్షణ, వుద్యోగ అవకాశాలు ప్రిన్సిపల్ గిరిధర్ ను అడిగి తెలుసుకుని, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ పర్యటనలో గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ , జిల్లా చేనేత జౌళి శాఖ ఆర్ డి రాజారావు, ఎ డి పిచ్చేశ్వర రావు, క్లస్టర్ డెవెలప్ మెంట్ అధికారులు శ్రీదేవి, మునిసిపల్ కమిషనర్ వెంకటరామయ్య, తహసిల్దార్ పద్మావతి , టాటా ట్రస్ట్ మస్తానయ్య, సురేష్, నేతన్నలు , మాస్టర్ వీవర్లు చింతగింజల సుబ్రహ్మణ్యం , స్థానికులు సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

# మార్పు మొదలైంది, అధికారం తథ్యం

**తెలుగుదేశంఅధినేత చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తే, వైకాపా నేత జగన్ రాష్ట్రాన్ని వినాశనం చేస్తున్నాడని తెదేపా ఆయన విమర్శించారు. చంద్రబాబు ను ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలతో ప్రజలంతా ఏకతాటి మీదకు వచ్చి, అఖండ విజయం చేకూర్చడానికి ఎన్ని కల కోసం ఎదురు చూస్తున్నారని తెలి పారు.**
**తెలుగుదేశం ,జనసేన కలిసి ఎన్నికల బరిలోకి దిగుతున్నాయని తెలియగానే వైకాపా నాయకులకు వెన్నులో వణుకు మొదలైంది అని అన్నారు.**
**రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైకాపా ప్రభు త్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించడమే ఏకైక లక్ష్య మని పేర్కొన్నారు. చంద్రబాబు విషయంలో సీఎం జగన్ శాడిస్ట్ ల వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.చంద్రబాబుకి అనారోగ్య కారణాలు ఉన్నాయని తెలిసి కూడా.ఆయన పట్ల అమానుషంగా ప్రవర్తిస్తున్నారని.ఆయన ఆరోగ్యం క్షీణిస్తుందని తెలిసి కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.రాష్ట్ర రాజకీయాల్లో ఇలాంటి శాడిజం రాజకీయాలు ఎప్పుడూ చూడలేదని కోటంరెడ్డి విమర్శించారు.చంద్రబాబుది అక్రమ అరెస్ట్ అని తెలిసినా.అధినేత ఆదేశాలతో టిడిపి కార్యకర్తలు ఎంతో ఓపిగ్గా ఉన్నారని.ఓపిక క్షీణిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులను సీఎం జగన్ మానసిక క్షోబకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రభుత్వం పతనం అవడం ఖాయమని.త్వరలోనే తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.చంద్రబాబు అరెస్టు వ్యవహారం దేశ వ్యాప్తంగా చర్చకి దారితీసిందని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.చంద్రబాబు నాయుడు ప్రాణానికి హాని ఉందని ప్రజల్లో భయాందోళన నెలకొని ఉందని అన్నారు.చంద్రబాబు కడిగిన ముత్యంలో బయటకు వస్తారని ఆయన స్పష్టం చేశారు. ఒక్క ఛాన్సుతో వైకాపాకు పట్టం కట్టిన ఓటర్లను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలనునిండా ముంచారని ఇక ఇక అవినీతి అక్రమాలు అరాచకాలకు చమరగీతం పడే సమయం ఆసన్నమైందని 2024లో తెలుగుదేశం పార్టీ విజయ డంకం మోగిస్తుందని తెలిపారు.**

**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అసమర్థ, అవినీతి ప్రభుత్వం తో విసిగిపోయి ఎన ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారు అనిరాష్ట్రంలో మార్పు మొదలైందని ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపికి అధికారం తద్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు విశ్వాసం వ్యక్తంచేశారు.వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయాన్ని వైసిపి అడ్డుకోలేదని పేర్కొన్నారు. టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం మళ్లీ తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ తిరుగుబాటు మొదలైందని, దానికి నిదర్శనం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయమే దీనికి నిదర్శనం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు అన్నారు చంద్రబాబు. మళ్లీ ఏపీలో అధికారంలోకి వస్తామని, రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తెస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన కంటే నవ్యాంధ్రకు జగన్ వల్లే ఎక్కువ నష్టం జరిగిందని విమర్శించారు . జగన్ ని సైకో అనాలో, దద్దమ్మ అనాలో, చేతకాని వ్యక్తి అనాలో, రాష్ట్రాన్ని నాశనం చేయడానికి పుట్టాడని అనాలో అర్థం కావడం లేదన్నారు. ఏపీలో పరిస్థితి చూస్తే బాధేస్తోందని చెప్పారు. అభివృద్ధి 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు.రాష్ట్రంలోని రాక్షస పాలన కొనసాగుతుందని, అక్రమంగా చంద్రబాబు అరెస్ట్ చేసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై పైశాచాక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. స్కిల్ డెవలప్మెంట్ లో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదని, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చంద్రబాబు చేపట్టిన భవిష్యత్తు గ్యారెంటీ, నారా లోకేష్ యువగలం పాదయాత్రకు ప్రజల నుంచి టీడీపీకి ఆదరణ పెరిగిందని అన్నారు.తెలుగుదేశం చారిత్రక అవసరం తెలుగువారందరికీ ఉందన్నారు.ఎన్టీఆర్ తెచ్చిన పాలనా సంస్కరణలు చరిత్రలో ఎక్కడా లేవన్నారు చంద్రబాబు. సంక్షేమానికి నాంది పలికిన పార్టీ తెలుగుదేశం అని చెప్పారు. సంస్కరణలకు మారు పేరు ఎన్టీఆర్ అని, చరిత్ర ఉన్నంత వరకు తెలుగుదేశంపార్టీ ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో టీడీపీకి ముందు.తర్వాత అని మాట్లాడే పరిస్థితి ఉందన్నారు.
పేదల ఆకలి తెలిసిన వ్యక్తి ఎన్టీఆర్ అని, ప్రతి తెలుగు బిడ్డ సగర్వంగా తల ఎత్తుకునేలా చేశారని అన్నారు నందమూరి బాలకృష్ణ. ఎన్టీఆర్ నవజాతికి మార్గదర్శకం అని, యువతకు ఆదర్శం అని, ఎన్టీఆర్ కు మరణం లేదని అన్నారు. నిత్యం వెలిగే మహోన్నత దీపం ఎన్టీఆర్ అని కొనియాడారు.
పాలనా పరమైన సంస్కరణలు తీసుకొచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని చెప్పారు. ఏపీలో మార్పు మొదలైందని, దానికి నిదర్శనం ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ గెలుపుతో అందరిలో ఉత్సాహం నెలకొందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు.

### ఒక్క ఛాన్స్ కే రాష్ట్రం అతలాకుతలం'

రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ప్రతి పక్షాలపై కక్ష సాధింపే లక్ష్యంగా రాష్ట్రంలో పరిపాలన సాగుతోంది. ఒక్క ఛాన్స్ ఇవ్వండని నమ్మబలికి అధికారం కైవసం చేసుకున్న వైఎస్ జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాలా అతలాకుతలం చేశారు' అనివిమర్శించారు. చంద్రబాబు ఎలాంటి అక్రమాలు చేయకపోయినా కేవలం కక్షతోనే అక్రమ అరెస్టు చేశారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు రాజ కీయంగా చైతన్యవంతులై బాబుకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

ప్రజాప్రశ్న బుధవారం 18 అక్టోబరు 2023

# కుట్రలు, దౌర్జన్యాలు వైసీపీ పోషిస్తున్న కవలలు



**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కుట్రలు, దౌర్జన్యాలు వైసిపి పోషిస్తున్న కవలలని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అభిప్రాయపడ్డారు. మీ ఇంటికి మీ పులివర్తి నాని, బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా 42వ రోజైన మంగళవారం తిరుపతి రూరల్ మండలం పుదీపట్ల పంచాయితీ వీవర్స్ కాలనీలో నాని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ , కక్ష గట్టి చంద్రబాబునాయుడిని ఏ విధంగా అరెస్టు చేసి జైలులో పెట్టారో వివరించారు. గ్రామానికి చేరుకున్న నానికి పూల జల్లులు చల్లుతూ డప్పులు వాయించుతూ , బాణాసంచా పేల్చుతూ, అపూర్వ స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. గ్రామంలోకి అడుగుపెట్టంగానే మహిళలు కర్పూర నీరాజనాలు పడుతూ, ఎర్ర నీళ్లతో దిష్టి తీసి తమ అభిమానం చాటుకున్నారు. నాని అందరినీ పేరుపేరునా పలకరిస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధిఅడుగంటిపోయిందని ,చంద్రగిరి నియోజకవర్గంలో రోడ్లు గుంతలమయం అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసేవ మరిచి వైసిపి వారు అక్రమణలే నిత్య భోజనాలుగా స్వీకరిస్తున్నట్లు చెప్పారు. స్వర్ణముఖి నదీ మ తల్లిని 30 అడుగుల పైగా గర్భకోశానికి లోడి కోట్లాది రూపాయలు ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకున్నారని తెలిపారు. వైసిపి పాలనలో చేనేత రంగం ఎన్నో కష్టాలకు గురవుతున్నదని చెప్పారు. ఒకవైపు నూలు, రంగులు దొరకకపోవటం, మరొకవైపు తాము తయారు చేసే బట్టలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పలువురు ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారని గుర్తు చేశారు. కొంతమంది చేసిన అప్పులను తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయని, ఇలాంటివి ఎంతో బాధాకరమన్నారు.

## సహజ వనరుల దోపిడీ లేకుంటే వైసీపీకి కునుకురాదు

చంద్రగిరి తో పాటు రాష్ట్రంలో వైసిపి వారికి సహజ వనరుల దోపిడీ చేయకుంటే కునుకు రాదని పులివర్తి నాని ఎద్దేవా చేశారు. సహజ వనరుల దోపిడీ వైసీపీకి పట్టిన అంతు పట్టని జాడ్యంగా ఆయన అభివర్ణించారు. గత రెండు రోజులకు ముందు నియోజక వర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు తిరుపతి మండల పరిషత్ కార్యాలయంలోని సిబ్బందికి అధికారులకు బహిరంగంగా తాయిలాలు పంచి లొంగదీసుకున్న ఎమ్మెల్యే ఏ మేరకు రాష్ట్రంలో చంద్రగిరి నియోజకవర్గంలో జరిగిన అవినీతి మరెక్కడా జరగలేదని ఇందుకు కారకులైన వారు 2024 ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ప్రజలందరూ కలిసి మీ సేవకుడగా భావించి పులివర్తి నాని అనే నన్ను చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరి ప్రార్థిస్తున్నామన్నారు. మీ అందరి సహాయ సహకారాలతో ,మీలో ఒక్కడిగా ఉంటూ చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ,మహిళలు ,యువత, తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ, గంగమ్మ తల్లుల ఆశీస్సులు జగన్మోహన్ రెడ్డిపై ఉండాలి

▶▶ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.

**పొదలకూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :** రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకోసం.. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం తపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై పోలేరమ్మ, గంగమ్మ తల్లుల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలోని పోలేరమ్మ ఆలయంలో మంగళవారం జరిగిన పదకొండవ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలేరమ్మ ఆలయంతో పాటు, పక్కనే ఉన్న గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు, రైతాంగం, జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండల ప్రజల, రైతులపై అమ్మవార్ల దీవెనలు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. పొదలకూరులో గ్రామ దేవతలు ప్రసిద్ధిగాంచారని పేర్కొన్నారు .ఈ ప్రాంత ప్రజల విశ్వాసాలకు, నమ్మకాలకు ప్రతీకగా అమ్మవార్లు నిలిచి పొదలకూరును కాపాడుతున్నారని చెప్పారు. పోలేరమ్మమాన్యం అత్యంత విలువైందని



తెలిపారు. రెండు ఆలయాల అభివృద్ధికి తాను కృషి చేస్తానని చెప్పారు. భక్తులు ఎవరూ. ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఆలయ పునర్నిర్మాణ దాత వూకోటి లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ మొలబంటి శేఖర్ ల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి వైఖరితో రాష్ట్రానికి భారీగా నష్టం



▶▶ మాజీ మంత్రి సోమిరెడ్డి

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కృష్ణా జలాల అంశంపై కడపలో జరగనున్న అఖిలపక్ష రాష్ట్ర సదస్సుకు సంబంధించిన పోస్టర్లను అల్లిపురం లోని తన నివాసంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవిష్కరణ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల పున:పంపిణీ అంశంపై రేపు సీపీఐ ఆధ్వర్యంలో కడప జిల్లాలో అఖిలపక్ష సదస్సు జరుగనుందని ఆయన పేర్కొన్నారు. బచావత్ ట్రిబ్యునల్ నిర్ణయం ప్రకారం ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీల కృష్ణా జలాలు కేటాయించివున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత 512 టీఎంసీలు ఏపీకి కేటాయించారని, ఈ కేటాయింపులపై పున:సమీక్ష జరపాలని తెలంగాణ ప్రభుత్వం కోరడం, కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. సీఎం జగన్ రెడ్డి తన అక్రమాస్తులు, కేసుల నేపథ్యంలో రాష్ట్ర హక్కుల గురించి నోరు విప్పడానికే వణికిపోతున్నారని ఆయన అన్నారు. జగన్ రెడ్డి అవలంభిస్తున్న వైఖరితో ఏపీకి ప్రధానంగా రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు భారీగా నష్టపోతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. రైతులు, రైతు సంఘాల నేతలు, మేధావులు రాజకీయాలకు అతీతంగా కడప సదస్సులో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి షానవాజ్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, సిపిఐ నాయకులు సయ్యద్ సిరాజ్, గోపాల్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో పర్యావరణ పరిరక్షణ కోసం స్వదేశీ వృక్ష సంపద అభివృద్ధి

▶▶ హరితశోభితంగా సప్తగిరులు ▶▶ టీటీడీ డిఎఫ్‌వో శ్రీనివాసులు



**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** శేషాచల అడవులలో వృక్షసంపదను, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించేందుకు భారీగా స్వదేశీ అటవీ వృక్ష సంపదను ఏర్పాటు చేసి, తిరుమలను హరితశోభితంగా తీర్చిదిద్దుతామని టీటీడీ డిఎఫ్‌వో శ్రీనివాసులు తెలిపారు. తిరుమలలోని రాంభగీచా-2లో గల మీడియా సెంటర్‌లో మంగళవారం డిఎఫ్‌వో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎఫ్‌వో మాట్లాడుతూ, టీటీడీ పరిధిలోని 6 వేల హెక్టార్ల అటవీ ప్రాంతంలో అతి అరుదైన వృక్ష, జంతు జాతులు ఉన్నాట్లు చెప్పారు. ఇందులో ఎర్రచందనం, శ్రీగంధం, పలు ఔషధ మొక్కలు ఉన్నాయన్నారు. శ్రీవారి ఆలయ అవసరాలకు 100 హెక్టార్లలో శ్రీగంధం వనం, 10 ఎకరాల విస్తీర్ణంలో పూల మొక్కలను పెంచుతున్నట్లు చెప్పారు. భక్తులకు ఆహ్లాదకరంగా ఉండేలా రెండు ఘాట్ రోడ్లు, అలిపిరి, శ్రీవారి మెట్ల మార్గంలో వివిధ రకాల ఆకర్షణీయమైన పూలమొక్కలు పెంచామని తెలియజేశారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల భద్రత దృష్ట్యా ఆపరేషన్ చిరుతను కొనసాగిస్తూ, ట్రాప్ కెమేరాలను ఏర్పాటు చేశామన్నారు. అలిపిరి నడక మార్గంలో 70 మంది, శ్రీవారి మెట్టు మార్గంలో 30 మంది అటవీ సిబ్బంది భక్తులకు సేవలందిస్తున్నారన్నారు. అదేవిధంగా వేసవిలో అడవిలో అగ్నిప్రమాదాలు జరగకుండా తగినంత మంది సిబ్బందితో నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నామన్నారు. అడవుల్లోని వన్యమృగాలకు అవసరమైన తాగు నీటిని పైపుల ద్వారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శేషాచల అడవుల్లో అధికంగా ఉన్న అకేషియా(తుమ్మ) చెట్లను తొలగించి భూసారాన్ని పెంచి, ఈ చెట్ల స్థానంలో సంప్రదాయ మొక్కలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్వో కుమారి పి.నీలిమ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా లో అవాస్తవాలు, అసత్యాలు ప్రచారం చేసే వారిపై నిఘా

- కావలి డియస్పి ఎం. వెంకటరమణ హెచ్చరిక
- రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలమధ్య - విద్వేషాలు రగిల్చేలా పోస్ట్ లు పెట్టే వారిపై నిఘా
- షేర్ చేసే వారిపై, గ్రూప్ అడ్మిన్లపై
- కఠిన చర్యలుతీసుకుంటాం
- కావలి డియస్పి ఎం. వెంకటరమణ హెచ్చరిక



**కావలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సోషల్ మీడియా లో అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావలి డియస్పి ఎం. వెంకటరమణ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం కావలి డియస్పి వెంకటరమణ తెలిపారు. రాజకీ య పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య విద్వేషాలు రగిల్చే విధంగా సోషల్ మీడియా వేదికగా పరస్పర విమర్శలు, రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ శాంతి భద్రత లకు భంగం కలిగించేలా పోస్టు లు పెట్టే వారిపై సైబర్ సెల్ సోషల్ మీడియా విభాగం నిఘా ఉంచామని, సదరు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నా రు. అవాస్తవ ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని డియస్పి సూచించారు. ఫేక్ న్యూస్ వ్యాప్తి లేదా ఫార్వర్డ్ చేసే వారిపై నిఘా ఉంచామని, నిజానిజాలు తెలుసుకోకుండా సోషల్ మీడియా లో పోస్ట్ చేసే వారిపై, షేర్ చేసే వారిపై, సంబంధిత గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డియస్పి ఎం. వెంకటరమణ హెచ్చరించారు.

ప్రజాప్రశ్న బుధవారం 18 అక్టోబరు 2023

# టీడీపీ ఎమ్మెల్యేగా పులివర్తి నాని ని ఒక్కసారి గెలిపించండి





- పులివర్తి వినీల్
- గెలిచిన ఆరు నెలల్లో గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తాం పులివర్తి వినీల్
- టిడిపి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో యువతకు ఉపాధిని కల్పిస్తాం
- చంద్రబాబు అక్రమ అరెస్టుపై పల్లె పల్లెలో "బాబుతో నేను" కరపత్రాల పంపిణీ

**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టుకు నిరసనగా "బాబుతో నేను" అనే కరపత్రాలను చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ప్రతి పల్లెలో, ప్రతి వాడలో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.మంగళవారం పాకాల మండలం పంటపల్లి పంచాయతీ లో పులివర్తి వినీల్ పర్యటించారు. ముందుగా తమ గ్రామానికి వచ్చిన పులివర్తి వినీల్ కు కార్యకర్తలు అభిమానులు ఆహ్వానం పలికారు. మహిళలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. వినీల్ కరపత్రాలను పంచుతూ చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేశారని, పక్షపూరితమైన రాజకీయ కోణంతో ముడిపడి ఉందని, లోకేష్ బాబు పై కూడా అక్రమ కేసులు బనాయించాలని, ఎదురులేని మూర?పు పరిపాలన చేయాలని వైసిపి చూస్తున్నట్లు వినీల్ అన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలను సిఐడి అధికారులు పొందుపరచలేదని వీటన్నిటికీ 2024లో టిడిపి ఎమ్మెల్యే గా గెలిపించుకుంటాం. చంద్రగిరి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకుడు పులివర్తి నాని.నానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వినీల్ కోరారు. వాడవాడలలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



# ఇంకెన్నాళ్లీ అరాచకం !

- వైకాపా అరాచక పాలనకు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలి
- ఒక్క ఛాన్స్ తో రాష్ట్ర అతలాకుతలం




**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఒక్క ఛాన్స్ అంటూ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని అరాచకానికి చమర గీతం పాడాలని వైకాపా రాజకపాలనకు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళలు కోరారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి చేసిన అనుచిత వాక్యలకు నిరసనగా.మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు నారా చంద్రబాబు నాయుడు సతీమణినారా భువనేశ్వరి పై చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తూ గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.గూడూరు నియోజకవర్గ తెలుగు మహిళలు.మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ని 38రోజులుగా చేయని నేరానికి అన్యాయంగా అరెస్టు చేసి జుడీషియల్ రిమాండ్ లో ఉంచిన విషయం అందరికి తెలిసిందే.కానీ బాబు కి జైల్ లో సరియైన సదుపాయాలు కల్పించకపోయే సరికి ఆయన డీ హైడ్రేషన్ కి గురై ఆయనకు శరీరం పై దద్దుర్లు రావడం ఇంకా ఆరోగ్య పరంగా ఇబ్బందిపడుతుంటే ,భువనేశ్వరి ఆ విషయంపై ఆవేదన వ్యక్తం చేస్తే దానిని మీరు సరిదద్దక పోగా, భువనేశ్వరి మాత్రమే బాబు కి ప్రాణ హాని తలపెట్టే అవసరం వుంది అని మీరు మాట్లాడటం చాలా దారుణంగా వుంది అన్నారు.మీరు కేవలం మీ అధినేత జగన్మోహన్ రెడ్డి సూచనల ప్రకారం స్క్రిప్ట్ చదవటం సరికాదని అన్నారు .భువనేశ్వరి కుటుంబ నేపథ్యంలో తన తండ్రి ముఖ్య మంత్రి,తన భర్త ముఖ్య మంత్రి,అలాగే తన కొడుకు మంత్రిగా పదవులు అలంకరించిన ఏ నాడూ కూడా ఆమె రాజకీయంగా బయటకు రావడం కానీ, రాజకీయ నేపథ్యాన్ని ఉపయోగించడం కానీ చేయలేదు.తను ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఎంతో మందికి సేవ కార్యక్రమాలు చేస్తూ,ఎంతో మంది బిడ్డలకు విద్యను అందిస్తూ,అనారోగ్యాలకు వైద్యాన్ని అందిస్తూ పేదలకుతన వంతుగా సహాయ,సహకారాలు అందిస్తూ ఉన్నారు తప్ప ఏనాడూ రాజకీయాల జోలికి పోలేదు. హెరిటేజ్ సంస్థ ద్వార నారా.బ్రాహ్మణి ఆధ్వర్యంలో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు తప్ప రాజకీయం చేయలేదు.తన బిడ్డ మా యువ నాయకులు నారా.లోకేష్ బాబు కి తాత,తండ్రి బాటలో నడవటం కోసం ప్రపంచ బ్యాంకులో కొలువు వదులుకుని ఇక్కడికి వచ్చి రాష్ట్ర ప్రజల సమస్యలకై పోరాడుతున్నాడు తప్ప మీలా పదవీ కాంక్ష మా యువ నాయకుడికి లేదు.పచ్చ కామెర్లు వచ్చిన వాడికి లోకం అంతా పచ్చగా కన్పిస్తుంది అన్న చందంగా మీ అధినేత జగన్మోహన్ రెడ్డి తన తండ్రి చావుని కూడా వాడుకుని, తను ముఖ్య మంత్రి కుర్చీ లో కూర్చోవాలని తండ్రి శవాన్ని పక్కన పెట్టుకుని సంతకాల సేకరణ చేసిన ఘనత మీ నాయకుడికీ దక్కుతుందని అన్నారు. నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీని,ఆయన సిద్ధాంతాలకు అనుగుణంగా నడిపిస్తున్న నాయకుడు మా బాబు , రామారావు ఫోటో లేకుండా మీరు గెలిచి చూపించండి అని నారాయణ స్వామి సవాల్ విసరడం చాలా హాస్యాస్పదంగా ఉంది.స్వర్గీయ నందమూరి.తారక రామారావు పేరు చెప్పడం, ఫోటో పెట్టుకోవడం ఆయనకి ఇచ్చే గౌరవం, అంతే తప్ప మీ నాయకుడిలా ఏరు దాటాక తెప్ప తగలేసినట్టు , తన తండ్రి రాజశేఖర రెడ్డి బొమ్మ పెట్టుకుని గెలిచి ఇప్పుడు ఆయన ఫోటో కూడా లేకుండా కనుమరుగు చేయడం మీకే చెల్లుతుంది అని అన్నారు.ఇక పై మీరు మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే మీకు తెలుగు మహిళలు బుద్ధి చెపుతారని అన్నారు.రాబోయే రోజుల్లో మీ ప్రభుత్వానికి మహిళలే బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుండాల.లీలావతి,పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి,కార్యదర్శి గుండాల.భారతి,పట్టణ అధ్యక్షురాలు గుండాల.శ్రీదేవి, గూడూరు మండల అధ్యక్షురాలు మల్లి.శ్యామల,నియోజకవర్గ కమిటీ సభ్యులు ముప్పాళ్ళ.సబ్బరత్నమ్మ,మంగా రపు.సుమతి, షేక్. పర్వీన్,మాజీ కౌన్సిలర్ కోడిపర్తి కల్పన,పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి కీర్తిపాటి.సుధ తదితరులు పాల్గొన్నారు.

WRESTLING





# సాయం కోసం... ఎదురుచూస్తున్నా

selected for international
**world championship**
November 19,18 → Russia

## జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల్లో .. మూడు బంగారు పతకాలు సాధించిన నరేంద్ర

- కానీ పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- రష్యాలో జరిగే వరల్డ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన నరేంద్ర
- మూడు గోల్డ్ మెడల్స్ గెలిచినా.. ప్రభుత్వాలు పట్టించుకోని వైనం
- ప్రోత్సహిస్తే దేశ ప్రతిష్టను అగ్రస్థానంలో పెడతా : నరేంద్ర
- రష్యా వెళ్లేందుకు సాయం చేసి ఆదుకోండి : నరేంద్ర
- రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు... సార్ బిజీగా ఉన్నారంటూ బయటకు నెట్టేస్తున్న సెక్యూరిటీలు







ప్లీజ్ సపోర్ట్ & ఎంకరేజ్ మీ
Urs ... NARENDRA
CELL : 8297186051
9848486907

**ప్రజాప్రశ్న న్యూస్ :**
జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో మూడు బంగారు పతకాలు సాధించినా.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి ప్రోత్సాహం, గుర్తింపు లేదని నెల్లూరు జిల్లా కోవూరు మండలం వేగూరు గ్రామానికి చెందిన మోచర్ల నరేంద్ర అనే యువకుడు తన బాధను వ్యక్తం చేశాడు. ఢిల్లీలో నిర్వహించిన కుస్తీ 54 కేజీల విభాగంలో ఢిల్లీ, హర్యానా జట్లను చిత్తుగా ఓడించి బంగారు పథకాన్ని తన కైవసం చేసుకున్నాడు. దీంతో రష్యాలోని మాస్కోలో నిర్వహించబోయే నవంబర్ 18,19 వరల్డ్ ఛాంపియన్షిప్ కు ఇంటర్నేషనల్ స్థాయి పోటీలకు మోచర్ల నరేంద్ర ఎంపికయ్యాడు. అయితే రష్యాలో ఆడేందుకు నరేంద్రకు పేదరికం అడ్డుపడుతుండడంతో నరేంద్ర అయోమయంలో ఉన్నాడు. ఈ తరుణంలో ఆర్థిక సాయం కోసం జిల్లా పలు రాజకీయల నాయకులను కలిసే ప్రయత్నం చేస్తున్నా రాజకీయ నేతల చాలా బిజీ గా ఉండడంతో నరేంద్రకు ఏం చేయాలో తోచని పరిస్థితులు ఎదురవుతున్నాయి. మరో వైపు రష్యా మ్యాచ్‌కు సమయం దగ్గర పడుతుండంతో నరేంద్ర, తల్లి పెంచిలమ్మ మంచి మనసున్న పెద్దలు ఆదుకోవాలంటూ తమ గోడు వెల్లబోసుకుంటున్నారు. ఇటీవల అనారోగ్యం కారణంతో నరేంద్ర తండ్రి మరణించాడు. అయితే నరేంద్ర తల్లి కూలి నాలి చేసే తన బిడ్డను చదివించుకుంటూ ... బతుకు బండిని భారంగా నడిపించుకుంటుంది. దీంతో నరేంద్ర మరింత ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ.. చదువుకుంటున్నాడు. అయితే ఏ నాడు తన లక్ష్యాన్ని మాత్రం మరవకుండా ఆడిన ప్రతి మ్యాచ్ గెలుపు దిశగా అడుగులు వేస్తూ తన ప్రతిభను చూపాడు. నా విజయంలో నాకు నా తల్లి పెంచిలమ్మ, నా కుటుంబ సభ్యులు ఎంతో తోడుగా సపోర్ట్ చేస్తూ నిలబడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో నరేంద్ర రష్యాకు వెళ్లి అక్కడ పోటీల్లో పాల్గొనడం చాలా కష్టతరమైన పరిస్థితి. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తన పేదరికం దృష్టిలో ఉంచుకొని తనకు ఆర్థిక సాయం చేస్తే రష్యా పోటీల్లో కచ్చితంగా గెలుస్తానని జన్మభూమి పరువును... కీర్తిని, ప్రతిష్టను నిలబెడుతాను అని నమ్మబలికాడు.



Join wrestling : 01,02,2021
First state level: anantupur gold medal 18,09,2021
First national : 27,11,2021 new delhi bronch medal
Second state leval : tirupathi gold medal 03,05,2022
National maharastra 08,06,2022
Third state leval : west godavari gold medal 02,09,2022
National Hydrabad Lb stadium indian stayle wrestling
Third national: maharastra (kholhapur) all india univarsity
4th state leval : visekapatnam 23,08,2023 Gold medal













ప్రజాప్రశ్న బుధవారం 18 అక్టోబరు 2023

# రానున్న ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్ గల్లంతు కావడం ఖాయం





- మాజీ మంత్రి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- వచ్చే ఎన్నికల్లో కాకాణి గోవర్ధన్ రెడ్డికి
- సర్వేపల్లిలో డిపాజిట్ గల్లంతు కావడం ఖాయం
- టీడీపీ ఖాళీ అయిపోయిందని పగటి కలలు కంటున్న కాకాణికి
- ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కళ్లు బైర్లు కమ్మే తీర్పు వచ్చింది
- వైసీపీ వాళ్లకే కండువాలు కప్పి వందల కుటుంబాలు చేరిపోయాయని భ్రమ పడుతున్నారు.



**నెల్లూరు ప్రతినిధి ( ప్రజాప్రశ్న న్యూస్) :** భూ కుంభకోణాలపై తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్పెషల్ ఎంక్వైరీ వేస్తామని సంబంధిత అధికారులను శిక్షిస్తామని మాజీ మంత్రి సులు, బీసీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హెచ్చరించారు.నారా చంద్రబాబు నాయుడు అక్రమఅరెస్టుపైముత్తుకూరుమండలంపిడతాపోలూరులో నిర్వహించిన ప్రజావేదికకు ప్రజల నుంచి విశేష స్పందన లభించడం ఆనందంగా ఉందిప్రజావేదిక నిర్వహించాలని ఉదయం నిర్ణయించినప్పటికీ ప్రజలు భారీగా తరలివచ్చారు..అదీ తెలుగుదేశం పార్టీకి ఉన్న ట్రెండ్ అని అన్నారు.మా నాయకుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తున్నారుముత్తుకూరు మండలంలో టీడీపీ ఖాళీ అయిపోయిందని పగటి కలలు కంటున్న కాకాణికి కళ్లు బైర్లు కమ్మేలా జనం వచ్చారు .టీడీపీ వాష్ అవుట్ అని చెప్పుకుంటున్న కాకాణి గోవర్ధన్ రెడ్డికి మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోముత్తుకూరుమండలంలోఏజెంట్లకుకూడాదిక్కులేకుండాపోయింది.ఫలితాల్లోనూ టీడీపీ భారీగా ఓట్లు రాబట్టింది. పోలైన ఓట్లలో 65 శాతం టీడీపీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కు పోలయ్యాయి. ఈ రోజే కాదు...రేపు కూడా ప్రజల తీర్పు అదే వైసీపీ వాళ్లకే కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీ వాళ్లు చేరిపోయారనిప్రచారంచేసుకోవడంహాస్యాస్పదంమునిగిపోయేందుకు సిద్ధంగా ఉన్న వైసీపీలో చేరేందుకు ఎవరూ సిద్ధంగా లేరు..పోలీసులతో బెదిరించి ఆపకపోతే వైసీపీ నుంచి కట్టలుకట్టలుగా బయటకు వచ్చేందుకు నాయకులు సిద్ధంగా ఉన్నారు .వచ్చే ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్ రెడ్డికి డిపాజిట్లు కూడా లభించడం లేదు ముత్తుకూరులో బూడిద దోపిడీ నుంచి వెంకటాచలంలో గ్రావెల్ దందా వరకు అన్ని అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు.కొత్తగా పీఓటీ చట్టాన్ని కూడా దుర్వినియోగం చేసి భారీ భూకుంభకోణానికి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెరలేపాడు అని ధ్వజమెత్తారు.కాకాణి కనుసన్నల్లో జరుగుతున్న ఏ అక్రమాన్ని సహించేప్రసక్తే లేదు.టీడీపీ అధికారంలోకి రాగానే ప్రత్యేక విచారణలు చేపడతాం..అవసరమైతే సుప్రీం కోర్టను అయినా ఆశ్రయించి ప్రజల ఆస్తులు కాపాడుతాం అని అన్నారు.ప్రజలు కట్టే పన్నులతో లక్షల జీతాలు తీసుకుంటున్న అధికారులపై వారిని హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. భారీ భూకుంభకోణానికి తెరలేపిన కాకాణి గోవర్ధన్ రెడ్డితో అధికారులు చేతులు కలిపితే వారిని దేవుడు కూడా క్షమించడు అని అన్నారు.

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తాం

- చంద్రబాబు అరెస్టును పక్కదారి పట్టించేలా సీఎం కుటుంబంపై నిందలు మోపడమా..
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టును పక్కదారి పట్టించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి కుటుంబ సభ్యులపై నిందలు మోపే లా ఎల్లో మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం ఏమిటని సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ప్రశ్నించారు. నాయుడుపేట పట్టణంలోని ఆర్అండ్బీ అతిథిగృహం వద్ద ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య. పార్టీ నాయ కులతో కలిసి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను సంబంధం లేని విషయాల్లో లాగడం, మహిళలపై టీడీపీ సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు చేయడం సరికాదన్నారు. సోషల్ మీడియాకు నారా లోకేష్ రింగ్ మాస్టర్ గా వ్యవహరిస్తున్నారన్నారు. మహిళలను కించ పరిచే విధంగా పోస్టులు పెడితే మహిళలలంతా ఏకమై మిమ్మల్ని బట్టలు విప్పి కొడుతారని అన్నారు. ఆయన వెంట అధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీపీలు కురుగొండ ధనలక్ష్మి, పోలంరెడ్డి శేఖర్రెడ్డి, మాజీ ఎన్డీసీసీనీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదా రత్నశ్రీ, వైసీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామిరెడ్డి మోహన్రెడ్డి, వైసీపీ ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైసీపీ నాయకులు. అన్నమేటి చంద్రశేఖర్రెడ్డి, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, చదలవాడకుమార్, పేర్నాటి రాహుల్, పేట చంద్రారెడ్డి, గంధవల్లి సిద్దయ్య, కరణం రఘునాయుడు, వరకళాచంద్ర, చిందేటి వెంకటేశ్వర్లు, పట్టుకోట రఘు,, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.